అడల్ట్స్ ఓన్లీ కథ

# అద్వితీయ శాకుంతలము

తటవర్తి రామచంద్రరావు

ఆర్ట్ గేలరీలో రవీంద్ర చిత్ర కళా ప్రదర్శన జరుగుతోంది. అతని జీవితంలో అదే మొదటిది. విజిటర్లు ఆశించినంత మంది లేరు. వాళ్లయినా అలా చూసి పోతున్నారే కానీ కాసేపు నిలబడి చిత్రాల్లోని విశిష్టతని కానీ, చిత్రకారుని హృదయాన్ని కానీ పరిశీలించటం లేదు.

ఎంట్రెన్స్ వైపే చూస్తూ నిరుత్సాహంగా నిలబడ్డాడతను. ఇంతలో టిప్‌టాప్‌గా డ్రెస్సు చేసుకున్న వ్యక్తి ప్రతి చిత్రం దగ్గర కాసేపు నిలబడి చూడసాగాడు. అతనికి కొంచెం వెనగ్గా విలేకరులిద్దరు వినయంగా నడవసాగారు.

''ఎక్సలెంట్! శంకర్ చెప్పేదాకా ఇంత చక్కని ప్రదర్శన అని నాకు తెలియలేదు ఏమంటావు చక్రపాణీ?'' అని అడిగాడతను.

''మీ అంత బాగా సమీక్షించటం ఎవరికీ రాదు సార్!'' అన్నాడు చక్రపాణి.

''ఈ 'వసంతాగమనం' చిత్రం చూడు. రంగురంగు పూలతో ప్రకృతి అంతా రంగవల్లులు తీర్చిదిద్దినట్టుంది. ఆ చెట్లలో కొమ్మకొమ్మకీ చిగుళ్లు. వాటిని తిందామని నోరం దిస్తూ కోయిల. కుకూ కుకూమని పాడుతూ మరో కోయిల. ప్రకృతి అంతా ప్రణయభావంతో పరవశిస్తున్నట్టుగా లేదూ?''

సందర్శకులు అతని మాటలు వింటూ చిత్రాల్లోని నైపుణ్యాన్ని తిలకించసాగారు. రవీంద్రకి మేఘాల మీద తేలిపోతున్నట్టుగా ఉంది.

ఆర్టిస్టు ఎవరని అడిగాడతను.

రవీంద్ర అతనికి వినయంగా నమస్కారం చేశాడు.

''మీ చిత్రాలు చాలా బాగున్నాయి. ఇదివరకు ఎక్కడ పెట్టారు?''

''ఇదే మొదటిసారి'' అన్నాడు రవీంద్ర బిడియంగా.

''బంగారు కంచానిక్కూడా గోడ చేరువ కావాలి. పబ్లిసిటీ చేయించకపోయారా?''


''పేపర్లో ప్రకటన ఇచ్చామండి''

''ప్రకటన వేరు. ప్రివ్యూ వేరు. ఏ వి.ఐ.పి.నో పిలిచి ఇనాగురేట్ చేయించాల్సింది'' అని విలేకరుల వైపు చూసి నవ్వాడతను.

''వీరెవరో మీకు తెలీదనుకుంటాను. పెద్ద ఇండస్ట్రియలిస్టు ప్రభాకర్‌గారు. మంచి కళాపిపాసి. ఎక్కడ మంచి ప్రోగ్రామ్స్ ఉన్నా అక్కడికి వస్తుంటారు'' అని అతన్ని రవీంద్రకి పరిచయం చేశాడు చక్రపాణి.

''సృష్టిలో రంగులు, స్వరాలు, స్వరూపాలు ఎన్నో ఉన్నాయి. వాటిని చూస్తూ వింటూ స్పృశిస్తూ మనం ఆనందిస్తాం. అలాగే కళాసృష్టిలోనూ సంగీతం, నృత్యం, చిత్రం ఇవన్నీ కనిపిస్తాయి. ఆ కళల్ని గౌరవించకపోతే మనల్ని మనం ప్రేమించుకోనట్టే!''

ప్రభాకర్ మాటల్ని అబ్బురంగా వింటూ తనే ఒక చిత్తరువయ్యాడు చిత్రకారుడు!



''ఎన్ని బిజీ పనులున్నా ఇలాంటి వాటికి మీకు తీరిక ఎలా దొరకుతుంది సార్?'' అని చక్రపాణి నవ్వుతూ అడిగాడు.

''పూలకి తామెంత అందంగా ఉంటాయో తెలియదు. ఈ చిత్రాలకి తామెంత మనోహరంగా ఉన్నామో తెలియదు. కానీ వాటి సౌందర్యాన్ని ఆరాధించే మనిషి ఎదురైతే అవి మాట్లాడతాయి. నీకు మంచి ఆకలేస్తున్నప్పుడు సుష్టుగా భోజనం చేయవా? కళలంటే ఇష్టమున్న వాడి ఆకలీ అలాగే ఉంటుంది''

''మీలాంటి పోషకులుండబట్టే ఈ కళలింకా బ్రతికున్నాయి''

''పొగడాల్సింది నన్ను కాదు ఆర్టిస్టుని. ఇతని ప్రొఫైల్ తెలుసుకొని నీ సమీక్షతో కలిపి పబ్లిష్ చెయ్యి. అంతే కాదు నేను కొన్ని చిత్రాలు కొంటున్నాను. వాటికి ఫోటోలు తీసి నీ ఆర్టికల్‌తోపాటు ప్రింటు చేయించు. నా మాటగా మీ ఎడిటర్‌తో చెప్పు''

రవీంద్రకి గాలిలో తేలిపోతున్నట్టుగా ఉంది.

★ ★ ★

ఆ రాత్రి రవీంద్ర తన చిత్రశాల చేరేసరికి ఎనిమిదయింది. అతని కోసమే అక్కడ నిరీక్షిస్తోంది శకుంతల.

''రోజంతా ఏమయ్యావు? నీ కోసం ఎంతగా చూశానో తెలుసా?'' అన్నాడు బుంగమూతితో.

''నీ ముఖం చూస్తుంటే ఎంత ముద్దొస్తోందంటే నిన్నెత్తుకుని లాలపోయాలని ఉంది''

''నేను సీరియస్‌గా అంటూంటే నీకేమో పరిహాసం''

''సరే, సీరియస్‌గానే చెప్పు నీ ఫస్ట్‌డే అనుభవాలు''

ప్రదర్శన గురించి చెప్పాడతను. ''ప్రభాకర్‌గారు వచ్చాక అక్కడ సీనే మారిపోయింది. ఆయన మాటలు విన్నాక ప్రతి చిత్రం దగ్గర విజిటర్సు చాలాసేపు నిలబడి చూడసాగారు. ఆ తర్వాత చక్రపాణి అనే రిపోర్టరు చేత ఫోటోలు తీయించి, నా ఇంటర్వ్యూతో సమీక్షని పేపర్లో వేయించమన్నారాయన. ఒక్కోటి ఏభై వేలు పెట్టి ఐదు చిత్రాల్ని కొన్నారు. నాకదంతా కలా, నిజమా అనిపిస్తోంది కానీ, నువ్వక్కడ లేని లోటు నాకడుగడుగునా కనిపించింది శకూ!''

''శ్రమపడింది నువ్వు. ఆ ఆనందం నువ్వే అనుభవించటం న్యాయం''

''నా చిత్రాలకి స్ఫూర్తివి నువ్వు. నువ్వు లేనిదే నాకేదీ ఆనందాన్నివ్వదు''

''నే వచ్చుంటే నీ చిత్రాల్ని మానేసి అంతా నన్ను చూస్తూ కూర్చుంటారని!'' అని నవ్వింది.

''మాటలు నేర్చావు''

''నిజం చెప్పు. అదే జరిగితే నువ్వు భరించగలవా?''

''ఆయనలాంటి వారు కాదు. మంచి కళాహృదయం. ఆయన నా చిత్రాల్ని వర్ణిస్తుంటే నిజంగా బాగానే వేశానని నాకూ అనిపించింది''

''నువ్వు అల్పసంతోషివి''

''కళాదృష్టి లేని వాళ్లు అసలు ప్రదర్శనకే రారు. వచ్చిన వాళ్లు నా చిత్రాల్ని చూసి ఆనందించినా, దేవుడు చేసిన నాయీ బొమ్మ సౌందర్యానికి ముగ్ధులైనా నాకొక్కటే!''

''నీ ఎదురుగా నా అందాన్నెవరైనా పొగిడితే నీకేమీ అనిపించదా?''

''నిజం చెపితే నాకు ఉలుకెందుకు? నీది ముద్దొచ్చే అందం. నిన్నెవరేనా కళ్లతో తినేస్తుంటే నేనెలా ఆపగలను?'' అన్నాడతను కొంటెగా.



''ఓ మైగాడ్! నువ్వేమంటున్నావో తెలుస్తుందా నీకు?''

''నువ్వింకెవర్నీ ముద్దెట్టుకోనంత వరకు నాకేం భయం లేదు'' అని నవ్వాడతను.

''యూ నాటీ! ఏమిటి నీ ఉద్దేశం?''

''నువ్వు నా ప్రాణానివి. మనిషికి ప్రాణం కన్నా ముఖ్యమైనది ఏముంటుంది?''

అంతే- ''రవీ!'' అంటూ అమాంతంగా దూసుకువచ్చి అతన్ని గాఢంగా కౌగిలించుకుందామె. అప్రయత్నంగా ఆమె తనూలతని అతని చేతులు చుట్టేశాయి. వాళ్ల నాడుల్లోని రక్తం ఉత్తుంగ తరంగితమై ఉరకలు వేసింది. అది పన్నీట తడిసిన క్షణం. ప్రేమావేశంతో ఆమె తనువు పరవశించింది. అతని ముఖం మీదకి విల్లులా వంగింది. మల్లెల పరిమళం అతన్ని ముంచెత్తింది. అతని కళ్లని, చెంపల్ని, చుబుకాన్ని.. తమకంగా ముద్దెట్టుకుంది. అతని నర నరంలోను తీపికోరిక ఏదో జరజరా పాకింది. తన మధురాధరాలతో అతని పెదవులనొత్తింది. అతని గుండెలో చిరుతుఫాన్ రేగింది. తన మృదువైన వేళ్లని అతని ఉంగరాల జుట్టులోకి జొనిపి అతని ముఖాన్ని, ఇంకా ముందుకు లాక్కుంది. ఆ అదురుకు ఆమె పయ్యెద పక్కకి జారిపోయింది. ప్రేమోద్వేగంతో ఉప్పొంగిపోయిన తన వక్షోజాలకి అతని ముఖాన్ని గాఢంగా అదుముకుంది. అతని మునివేళ్లని పట్టు

## జెనీలియా దశ!

గోవా భామ జెనీలియా డిసౌజా బాలీవుడ్ ద్వారా సినిమా తారగా మారినా దక్షిణాదినే ముఖ్యంగా తెలుగులోనే పాపులర్ స్టార్ అయింది. 'తుజే మేరీ కసమ్' (నువ్వే కావాలి హిందీ వెర్షన్) ద్వారా అక్కడి వారికి పరిచయమైనప్పటికీ అంతగా రాణించలేకపోయింది. కానీ ఆమె లక్ష్యమంతా హిందీలో పాపులర్ కావడమే. ఇన్నాళ్లకి మళ్లీ ఆమెకి మరో హిందీ చాన్స్ వచ్చింది. అమీర్ ఖాన్ నటించి, నిర్మించి, దర్శకత్వం వహించబోయే ఓ హిందీ సినిమాలో జెనీలియాని హీరోయిన్‌గా తీసుకోవాలనుకుంటున్నారట.ఇదే గనక నిజమైతే జెనీలియా దశ తిరిగినట్టే!

కుని తన గుండెలపైకి ఆమె లాక్కున్నప్పుడు తియ్యని జ్వాలయేదో అతని వళ్లంతా పాకింది. ఆమె ఒళ్లంతా అతని పెదవుల స్పర్శ చిచ్చుని రగిలిస్తూంటే ఆమె జ్వలిత జ్వాలలా ప్రజ్వరిల్లింది.

రోడ్డున పోతున్న కారు హారన్ గట్టిగా వినిపించి ఇద్దరూ ఉలిక్కిపడి ఆ బిగి కౌగిలి నుండి చటుక్కున విడివడ్డారు. గబుక్కున అటు తిరిగి ఊడిపోయిన బ్లౌజు హుక్స్‌ని గబగబా పెట్టుకుని అద్దంలో చూసుకుంటూ తన చీరని సవరించుకుంది ఆమె.

''సారీ! తొందరపడ్డాను'' అన్నాడతను తలదించుకుంటూ.

''లేదు. నేనే తొందరపెట్టాను. మళ్లీ ఇలాంటి మధురక్షణం దొరకదేమోనని''

''ఏమిటా మాటలు? ఇంకా మనకి పెళ్లి కాలేదని కాని...''

''మొదటి కలయికలో శకుంతలకి దుష్యంతుడు మంగళసూత్రం కట్టాడా?''

అతనికీ నవ్వొచ్చింది. ''మన గాంధర్వానికి సాక్షులేరీ?''

''ఇదిగో! నీ చిత్రశాల నిండా నీ కుంచెతో ప్రాణం పోసుకున్న చిత్రాలు!''

''అబ్బ... మళ్లీ నన్ను నీ ఊహాలోకాల్లోకి తీసుకుపోకు. ఇంకే పిచ్చి పనేనా చేస్తాను''.

''అందుకే నువ్వంటే నాకంత యిది'' అని అతని దగ్గరకి వచ్చి నుదుట ముద్దాడింది.

''ఇంతకీ నువ్వు ప్రదర్శనకి ఎందుకు రాలేదో చెప్పనే లేదు''

''నీకు తెలియనిదేముంది? అమ్మకీవేళ కోబాల్ట్ ట్రీట్‌మెంటు''

''సారీ! పాపం, ఆవిడ చాలా బాధపడుతున్నారు కదూ! డాక్టరేమన్నారు?''

''ఈ ట్రీట్‌మెంటు మరికొంతకాలం సాగాల్సిందే!''

''ఇక ముందు ఎంత ఖర్చయినా ఫర్వాలేదు. మనకిక డబ్బు ఇబ్బందుల్లేవు'' అంటూ తన జేబులోని చెక్కుని ఆమె చేతికివ్వబోయాడు.

అమాంతంగా అతన్ని కౌగిలించుకుని బావురుమంది శకుంతల.

''ఏయ్ శకూ! ఏమిటీ పిచ్చి నీకు? ఇన్నాళ్లు గంభీరంగా అన్నిటికీ తట్టుకున్నదానివి. ఇప్పుడు కష్టాలు తీరుతూంటే బెంబేలు పడతావేమిటీ? ఇంతకాలం నా కేన్వాసుకి, రంగులకి, ఫ్రేములకి అన్ని ఖర్చులూ నువ్వు భరించావు. ఇప్పుడా చిత్రాలు వేలు తెస్తున్నాయి. నిజం చెప్పాలంటే ఇదంతా నీ శ్రమ ఫలితం''

కళ్లు తుడుచుకొని అతని పెదవుల మీద సుతారంగా ముద్దుపెట్టుకుని ''నీ బ్యాంకులో వేసుంచు. కావల్సినప్పుడు నేనే అడుగుతాను'' అంది.

''ఇప్పుడు నాకు నచ్చావు''

''మరి నే వెళ్లేదా!'' అని రేగిన జుట్టుని ఆదరాబాదరా సవరించుకుంది ఆమె.

## గుడ్‌గాళ్ నమిత!

నమితకి ఈమధ్య ఓ ఇంగ్లీషు సినిమాలో నటించే చాన్స్ వచ్చి ఆనందంగా ఒప్పుకుంది. అయితే కొన్ని సీన్లు చిత్రీకరణ అయ్యాక ఇప్పుడు తాను ఆ సినిమాలో నటించనని చెప్పేసింది నమిత. కారణం? 'మాయ' అనే టైటిల్ గల ఈ సినిమాలో నమిత నటిస్తున్న పాత్ర ఓ వేశ్య. పాత్ర అలాంటిది కాబట్టి అరకొర సెక్సీగా నటించాల్సి వుంటుందని ముందే భావించి అంగీకరించిన నమిత- ఇప్పుడా సినిమాలో ఓ సీన్‌లో దాదాపు నూలుపోగు కూడా లేకుండా నటించాలని నిర్మాతలు అడిగేసరికి ససేమిరా నటించనని అసలా సినిమాయే వద్దని ఆ ప్రొడక్షన్ నుంచి బయటికొచ్చేసిందిట.

ప్రదర్శన విశేషాలు అడిగి తెలుసుకొని ''మీ స్టూడియో చాలా చిన్నదని విన్నాను. మా షోరూము పక్కన ఓ ఫ్లోర్ ఖాళీగా ఉంది. కావాలంటే అక్కడికి షిఫ్టకండి. మంచి సెంటరు. అందరికీ కనిపిస్తుంది. మీకు మంచి ఆర్డర్లొస్తాయి'' అన్నాడు ప్రభాకర్.

''అలాగేనండి. మీరు చేసిన సాయానికి మీకెలా కృతజ్ఞత చెప్పాలో తెలియటం లేదు''

''అలాగనుకోకండి. నేనేం దానమివ్వటం లేదు. మీ చిత్రాలు కొనుక్కున్నాను. నిజం చెప్పాలంటే ఆ చిత్రాలకి విలువ కట్టే శక్తి నాకు లేదు. పెద్ద ప్రదర్శనలో పెడితే మీ చిత్రాలకి లక్షలు రావచ్చు. విదేశాలకి వెళ్లే ఛాన్సు రావచ్చు. మీ విలువ మీకు తెలియదు''

''అంతా మీ ఆశీర్వాద ఫలితం. పత్రికలో మీరు చెప్పిన సమీక్ష వచ్చాక మరో ఆరు చిత్రాలు అమ్ముడయినాయి''

''వెరీగుడ్! మీ నెక్స్‌ట్ ఎగ్జిబిషన్‌కి ఇప్పట్నించీ ప్రిపేర్‌కండి''

★ ★ ★

రెండు నెలల తర్వాత తన కొత్త చిత్రశాల తయారైందని రవీంద్ర చెపితే చూడ్డానికి

''నిన్నొక్కదాన్నీ పంపితే మీ అమ్మగారు నొచ్చుకోరూ? నా స్కూటరు మీద దింపుతా పద''

★ ★ ★

పత్రికలో చక్రపాణి సమీక్ష చదివాక మరో రెండు రోజులు ప్రదర్శనని పొడిగించాల్సి వచ్చింది. వారం తర్వాత ప్రభాకర్ కొన్న చిత్రాలని చక్కగా పేక్ చేయించి వాళ్ల ఆఫీసుకి వెళ్లాడు రవీంద్ర. అతని చాంబర్లోకి వెడుతూంటే కలలో అడుగుపెట్టినట్టుగా ఉంది. ప్రభాకర్ మందహాసంతో ఆహ్వానించాడు. సిగ్గుపడుతూ కుర్చీలో ఒబ్బిడిగా కూ ర ్చ న్నా డ ు రవీంద్ర.



వచ్చాడు ప్రభాకర్. ఇటీవల వేసిన కొత్త చిత్రాల్ని చూపించాడు రవీంద్ర. వాటన్నిటిలోనూ ఒకే రూపం. జీవకళ ఉట్టిపడుతోంది. చిత్రకారుని హృదయానికి అద్దం పడుతున్నాయి.

## స్నేహ గ్లామర్ సీక్రెట్!

**స్నేహ తనదైన గ్లామర్‌తో అటు కోలీవుడ్, ఇటు టాలీవుడ్‌ని ఆకట్టుకుంటోంది. ఆమె తన గ్లామర్‌ని కాపాడుకునేందుకు మరీ అంత భయంకరమైన డైటింగ్‌లు చేయదట. అలాగే ఎక్సర్‌సైజులు కూడా పెద్దగా చేయనంటుంది. నచ్చిన ఫుడ్ అతిగా కాకపోయినా నచ్చినంత తినడం, రోజూ గంటసేపు సైక్లింగ్ చేయడం, కాస్త చిన్న చిన్న ఎక్సర్‌సైజులు చేయడం మినహా మరేం చేయనంటోంది స్నేహ. మీ ఫిజిక్ చూస్తే అలా అనిపించదు, భారీగా వ్యాయామాలు, డైటింగ్ గట్రా చేసే వాళ్లలాగే వుంటారు కదా అంటే అబ్బే నేను చెప్పేది నిజమేనండీ- అనే స్నేహ రాబోయే అక్టోబరులో తన 27వ ఏట అడుగుపెట్టబోతోంది.**

''ఎవరీమె?'' అని చూపయినా తిప్పకుండా అడిగాడు ప్రభాకర్. అతను మాట్లాడకపోయేసరికి అతనివైపు తిరిగి ''మీ ఊహా సుందరా?'' అని అడిగాడు.

రవీంద్ర ముఖం ఎర్రనయింది. ''నా చిత్రాలకి స్ఫూర్తినిచ్చే మోడల్ శకుంతల!''

''శకుంతల! చక్కని పేరు. ఈ చిత్రాల్ని మీ ప్రదర్శనలో పెట్టలేదేం?''

''అప్పటికింకా పూర్తికాలేదు. అదీ కాక...''

''వీటిని ఎవరికీ ఇవ్వాలని మీకు లేదు. అవునా? ఇవ్వాలని లేకపోయినా మీ కళని ఆస్వాదించే అదృష్టం అందరికీ పంచిపెట్టచ్చు కదా! కావాలంటే వాటి క్రింద 'నాట్ ఫర్ సేల్' అని బోర్డు పెట్టండి. మీ ప్రదర్శన రక్తి కడుతుంది''

రవీంద్ర కళ్లు మెరిసాయి. ''ఈ మాట తప్పక పెడతాను సార్!''

''మా ఇంట్లో పెట్టుకోవాలని ఉంది. నాకో చిత్రం వేసి పెడతారా?''

''అదేమిటి సార్! నన్నాజ్ఞాపించండి. మీరేమడిగినా వేసిస్తాను''

చటుక్కున జేబులోంచి బుక్కు తీసి ఓ లక్షకి చెక్కు రాసిచ్చాడు ప్రభాకర్.

''దుష్యంతుడి సమాగమానికి ముందు శకుంతల వర్ణచిత్రం కావాలి నాకు!''

''దీనికి నాకేమీ వద్దు. ఇంతకాలంగా మీరు చూపిస్తున్న అభిమానానికి నేనే ఒక చిత్రాన్ని బహుమతిగా ఇవ్వాలనుకున్నాను''

''అయితే, మీ నెక్స్ట్ ఎగ్జిబిషన్‌కు మా కంపెనీ తరపున స్పాన్సర్‌షిప్ ఖర్చుల క్రింద దీన్ని అడ్వాన్స్‌గా తీసుకోండి''

★ ★ ★


ఆఫీసు స్టాఫ్ అంతా వెళ్లిపోయారు. ప్రభాకర్ చాంబర్లోకి వచ్చి ''శకుంతల వచ్చింది సార్!'' అన్నాడు సెక్రటరీ శంకర్.

ఆమెను లోపలకి తీసుకురమ్మని, తర్వాత అతను వెళ్లిపోవచ్చని చెప్పాడు ప్రభాకర్. గుమ్మంలో నిలబడిన ఆమెతో ''రా శకుంతలా! నీ కోసమే ఎదురుచూస్తున్నా!'' అన్నాడు.

ఆమె వచ్చి తల వంచుకుని కూర్చుంది.

''ఏమిటి విశేషాలు?''

''మీకు తెలియనివేవీ లేవు. అమ్మకి ట్రీటుమెంటు జరుగుతోంది. చెల్లాయి పరీక్షలకి ప్రిపేరవుతోంది''



''రవి చిత్రకళాప్రదర్శన సంగతి చెప్పావే కాదు''

''అతనే వచ్చి మీకన్నీ చెపుతున్నాడు కదా!''

''తలదించుకునే మాట్లాడుతున్నావు. నామీద కోపమా?''

''కోపమెందుకు? నేనడిగింది మీరు చేయకపోతే కదా!'' అని తలెత్తింది.

''ఆ మాట నా కళ్లల్లోకి సూటిగా చూసి చెప్పు''

''అవును. మీరు సాయం చేయకపోతే రవి ఈ స్థితికి వచ్చుండేవాడు కాదు''

''నేనేం చేసినా నీ కోసమే!''

ఆమె మాట్లాడలేదు.

''నువ్వడగాలే కానీ ఏమయినా చేయగలను. ఇక ముందూ చేస్తాను. మరి ఏం చేయదలుచుకున్నావో నువ్వే చెప్పాలి!''

''కాస్త గడువు ఇవ్వలేరా?''

''అంటే? మీ అమ్మగారి కేన్సరు క్యూర్ అయ్యేదాకానా? మీ చెల్లికి డిగ్రీ పూర్తయ్యేదాకానా? రవి పెయింటింగ్స్ ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్‌కి వెళ్లేదాకానా?''

ఆమె చకితురాలైంది. ''నేనన్న మాటలు మీరెందుకంటున్నారు?''

''రాబట్టినంత దాకా రాబట్టావు. ఇక తప్పించుకు తిరుగు- అని నీ ఫ్రెండు పూనమ్ సలహా చెప్పింది కదా! ఆశ్చర్యపోకు. కామినీ రెస్టారెంట్లో మీ ఇద్దరూ మాట్లాడుతున్న మాటల్ని మా శంకర్ విని చెప్పాడు. దానికి నేను ఆశ్చర్యపోలేదు''

ఆమె అవాక్కయిపోయింది.

''చూడు శకుంతలా! నా భార్య నా ఎదుటే నా ఫ్రెండుతో ప్రణయకలాపాలాడితే సహించాను. వాడి మీద ఆమెకి మోజుగా ఉందని తెలిసి కావల్సినంత డబ్బిచ్చి హాయిగా ఉండమని వాళ్లని పంపేశాను. కొన్నాళ్లు పోయాక వాడు డబ్బంతా వాడేసుకుని ఆమెని బికారి దాన్ని చేసి గెంటేస్తే ఆమె బ్రతుకు తెరువు కోసం వేరే డబ్బిచ్చి పంపాను. అంచేత ఆడదాని చేతిలో భంగపడటం నాకు కొత్తకాదు''

''మిమ్మల్ని మోసం చేయాలని నేననుకోలేదు. చేయను''

''నేనూ ఉప్పూకారం తింటున్న మనిషినే! నాకూ కోరికలున్నాయి. ఒక మంచి మనిషిని పెళ్లాడాలని ఉంది. అదెప్పటికి సాధ్యమో నాకు తెలియదు.

అంతవరకూ స్త్రీ సుఖం నుంచి వంచితుడ్ని కాలేను. ఫేషన్ పెరేడ్‌లో నిన్ను చూసినప్పుడు నీ మీద మనసైన మాట నిజం. అందుకే నాతో ఒక్క నైట్ గడిపితే నీకెంత డబ్బు కావాలంటే అంతిస్తానన్నాను. కానీ నువ్వో చిత్రమైన కోరిక కోరావు. నీ కోసం ఏమీ అడక్కుండా నువ్వు ప్రేమించిన వాడి జీవితాన్ని ఉద్ధరించాలన్నావు. ఒక ఆడది తన స్వసుఖం కోసం తన భర్తనే చెంద నాడుకుంది. మరో ఆడది తన ప్రియుడి ఉన్నతి కోసం తననే అర్పించుకుంటానంటోంది. ఇద్దరూ నా జీవితంలోని వారే. ఇదొక ఇంట్రెస్టింగ్ టర్నింగ్ పాయింట్! అందుకే నువ్వేమడిగినా ఇచ్చాను. నా కోరికను ఇంత కాలంగా అదుపులో పెట్టుకున్నాను. ఇందులో బలవంతమేమీ లేదు. నీకిష్టం లేకపోతే వెంటనే వెళ్లిపోవచ్చు. మీ ఇంటి దగ్గర డ్రాప్ చేయమని డ్రైవర్‌తో చెపుతాను''

''లేదు. నా మాట నిలబెట్టుకుంటాను. రేపే వస్తాను. చెప్పండి. నన్నెక్కడికి రమ్మంటారు?''

★ ★ ★

మర్నాడు రాత్రి తొమ్మిదింటికి తన కార్లో శకుంతలని పికప్ చేసుకున్నాడు ప్రభాకర్. దారిలో రెస్టారెంట్‌కి వెడదామన్నాడు. తనకేమీ తినాలని లేదంది ఆమె.

''నువ్వొస్తున్నావని ఈ పూట పనివాళ్లందర్నీ పంపేశాను. నేనేమీ తినలేదు. ఆకలిగా ఉంది''

''అయ్యో!''

''నువ్వేం తినకపోతే రెస్టారెంట్లో ఏం బావుంటుంది?''

''మీకభ్యంతరం లేకపోతే మీ ఇంట్లోనే వండి పెడతాను''

''నాకంత అదృష్టమా! కానీ నిన్ను శ్రమపెట్టినవాడవుతాను''

''అదేం పెద్ద పని కాదు''

ఇంటికి వచ్చాక ఆమె చకచకా వంట చేస్తూంటే అక్కడే కుర్చీ లాక్కుని కూర్చుని తన కంపెనీ కబుర్లు చెప్పాడు. అరగంటలో టేబుల్ మీద అతనికి అన్నం వడ్డించేసరికి అతనికాశ్చర్యం కలిగింది. ఆనందంలో ఆమెనూ తినమన్నాడు. నిజంగానే తనకాకలి లేదంది.

''ఎన్నాళ్లయిందో ఇంత చక్కని భోజనం చేసి''

''నన్ను త్వరగా పంపెయ్యండి''

అతనాశ్చర్యపోయాడు. ''అదేమిటి? రాత్రంతా ఉంటావనుకున్నాను''

''మీకు చెడ్డ పేరు తేలేను''

''అమ్మాయిలు రాత్రిళ్లు మా ఇంట్లో గడపటం ఎవరికీ కొత్త కాదు''

''నేనంటున్నది వేరు. మీరనుకుంటున్నది వేరు''

భోజనం తర్వాత ఆమెను తన పడక గదిలోకి తీసుకువెళ్లాడతను. ఆమె కోసం తెచ్చిన కొత్త చీరనిచ్చాడు. వద్దంది. తన కోసం కట్టుకోమన్నాడు. ఆమె అటూ ఇటూ చూసింది.

''స్నానం చేస్తావా?'' అని అడిగాడు.

ఆమె బాత్రూమ్‌కి వెళ్లాక తను నైట్ డ్రెస్‌లోకి మారాడు. విస్కీ బాటిల్ తీసిన వాడే మళ్లీ వెనక్కి పెట్టేశాడు. ఏదో స్ఫురించి ఓ చెక్కు మీద సంతకం పెట్టి టీపాయ్ మీద పెట్టాడు. మళ్లీ ఏదో ఆలోచన వచ్చి ఆమె హేండ్ బేగ్‌లో పెట్టబోయాడు. ఏదో పేకెట్ చేతిలోకి వచ్చింది. కుతూహలంగా దాన్ని తెరిచాడు. ఆ మందులేమిటో గుర్తించేసరికి ఏదో భయంతో అతని గుండె ఝల్లుమంది. కంగారుగా ఆ బేగ్‌ని మళ్లీ వెతికాడు. ఏదో ఉత్తరం కనిపించింది. రవీంద్రకి తల్లి గురించి, చెల్లెలి గురించి అప్పగింతలు చెపుతూ ఆమె రాసిన ఉత్తరమది. అతనికి షాక్ తగిలినట్టయింది.

బాత్రూమ్ తలుపు తెరచుకుని అలవాటుగా ర్యాంప్ మీద మోడల్‌లా చిరునవ్వుతో వచ్చిందామె. ఓ చేతిని బొడ్డు దగ్గర పెట్టుకుని, మరో చేత్తో కుచ్చెళ్లని సవరించుకుంటూ ''ఎలా ఉంది?'' అని అడిగింది. అతని ముఖం జేవురించి ఉండటాన్ని ఆమె గుర్తించలేదు. ''మరి కాసేపట్లో విప్పేసేదే అయినా మీకు నచ్చేలా కట్టుకుందామని'' అని నవ్వింది. ఆ నవ్వులో చిలిపితనం లేదు. దాచుకుంటున్న విషాదముంది.

అతను దగ్గరగా రావటం చూసి తనను తాను అర్పించుకుంటున్న దానిలా కళ్లు దించుకుంది.

ఆమెనో చెంపదెబ్బ వేసి ''ఏమిటిది?'' అని అరిచాడతను.

ఆ హఠాత్పరిణామానికి నిర్ఘాంతపోయి అప్పుడు అతని చేతుల వైపు చూసింది.

''నా కోరిక తీరుస్తున్నావన్న ఆనందంతో నిన్ను సర్ప్రయిజ్ చేద్దామని నీ బేగ్‌లో చెక్కుని పెట్టబోయాను. నువ్వింత ఘోరానికి సిద్ధపడతావని ఊహించలేదు. మనసైన దానివే కాదు మనసున్న దానివనుకున్నాను''

ఆమె నేల మీద కుప్పగా కూలబడి చేతులతో ముఖాన్ని కప్పుకుని ఏడవసాగింది.

''నీలో పరిపూర్ణమైన ప్రేమని చూశాననుకున్నాను. స్వసుఖాన్ని వదులుకోగల త్యాగమూర్తివనుకున్నాను. నీలాంటి స్త్రీతో ఒక్కరోజు ప్రేమ పంచుకోగలిగినా ఈ జన్మకిది చాలనుకున్నాను. కానీ ఎందుకు ప్రాణాలు తీసుకోవాలనుకున్నావు? నిన్ను చంపేంతటి కిరాతకుడిననుకున్నావా? ఎవరి కోసం నువ్వింత త్యాగం చేస్తున్నావో నువ్వు లేకపోతే వాళ్లు బ్రతగ్గలరా? మీ అమ్మగారు గుండె పగిలి ముందే చచ్చిపోరా? మీ చెల్లెలి గతేమిటి? నీ రవి ఎలా బ్రతగ్గలడనుకున్నావు?''

''ఇంక ఆపండి'' అని దాదాపు అరిచింది ఆమె.

''ఇందులో బలవంతమేమీ లేదని నేను చెప్పలేదా?''

''మలినమైన శరీరంతో రవి జీవితంలోకి ఎలా అడుగుపెట్టగలను?''

''నీకంత పట్టింపు ఉంటే నాకసలు మాటివ్వటమెందుకు?''

''మీరడిగినప్పుడు నా పరిస్థితి నాకే అర్థం కానంత ఘోరంగా ఉంది. మోడలింగ్ చేయించుకున్నవాళ్లు డబ్బివ్వక మోసం చేశారు. అమ్మ జబ్బు ప్రాణాంతకమైంది. తన చిత్రాలకి మోడల్‌గా పనిచేస్తే వాటినమ్మి నాకు సాయపడదామనుకున్నాడు రవి. నా తల్లిని, చెల్లెలిని, నన్ను ఆదరిద్దామనుకున్న మంచి వ్యక్తికి అన్ని విధాల ఆసరా ఇవ్వాలనుకున్నా. ఈ ప్రపంచంలో ప్రతి దానికీ డబ్బుతో లంకె. అమ్మ బ్రతికి బయటపడాలన్నా, చెల్లెలు చదువుకోవాలన్నా, రవి పైకి రావాలన్నా డబ్బు కావాలి. ఏ ప్రతిఫలం లేకుండా నాకు సాయపడాల్సిన అవసరం ఎవరికీ లేదు. నాకు కావల్సింది మీరిచ్చారు. మీరడిగింది నేనెలా కాదనగలను? మీ కోరిక తీర్చాలనే వచ్చాను కానీ ఇక్కడ ప్రాణం తీసుకోవాలని కాదు. నన్ను త్వరగా పంపివెయ్యండని మిమ్మల్ని కోరింది కూడా అందుకే. మాకెంతో ఉపకారం చేసిన గొప్ప మనిషిని ఇబ్బందుల్లో పెట్టాలని నేనెప్పుడూ అనుకోలేదు. నన్ను నమ్మండి'' శకుంతల బుగ్గల మీదికి జలజల జారివచ్చింది కన్నీరు.

ప్రభాకర్ కళ్లు అశ్రుపూరితాలయినాయి. ''నువ్వూ పూనమ్‌లాంటి మామూలు మోడల్‌వనే అనుకున్నాను. ఆకలి వేస్తోందన్న నాకు అన్నం వండి పెట్టినప్పుడే నీదెంత ఉత్తమ సంస్కారమో నేను గుర్తించి ఉండాల్సింది. అదే నా తప్పు. నా అదృష్టవశాత్తూ నా చేత ఏ పాపమూ చేయించకుండా ప్రాణం లేని ఈ బేగ్ నన్ను రక్షించింది''

★ ★ ★

మరో నెల రోజుల తర్వాత..

చిత్రకళా ప్రదర్శనని ఆరంభించటానికి ప్రభాకర్ రిబ్బన్‌ని కట్ చేసినప్పుడు కొత్త పెళ్లికూతురు శకుంతల అతని కాళ్లకి వంగి ఎందుకు నమస్కారం చేసిందో రవీంద్రకి కూడా తెలియదు!

కానీ ముఖద్వారానికి ఎదురుగా అతను వ్రేలాడదీసిన కొత్త వర్ణ చిత్రంలోని శకుంతల తనకర్థమైనట్టు చిరునవ్వు నవ్వింది!

☆